"జగమేమాయా, బ్రతుకేమాయా వేదాలలో సారమింతేనయా, యీ వింతేనయా..." దూరంగా మైకులో వినబడుతూంది. జనార్ధనరావు పాటకను గుణంగా చేతులూపుసంటూ తూలుతూవస్తున్నారు. అప్పుడే లైట్లువేశారు. అటుచీకటి యిటు వెలుగూ కాకుండావుంది జగత్తు. అతని కళ్ళు జ్యోతుల్లా ఎర్రగా మండిపోతున్నాయి. పిచ్చిపిచ్చిగా ఏదో వాగుతున్నారు. ఇంటిదగ్గరకొచ్చి తలుపు తట్టాడు. ఎవరూ తీయరు. తీయకపోయేసరికి ఆ మత్తులో ధనేలుమని ఒక్క తన్ను తన్నారు తలుపుని. గడపిరిగి ఒక్కసారి భళ్ళున తెరచుకున్నాయి తలుపులు. లోపలికొచ్చి 'ఏయ్ సుశీలా, దరిద్రపు మొఖమా! ఎక్కడకు పోయావే'అంటూ అరిచారు. ఎంతసేపు కేకలేసినా ఎవరూ పలకలేదు. ఈవేళ అతనికి పేకాటలో నూటపాతికరూపాయిలొచ్చినయ్. డబ్బులొస్తే మాత్రం ఆ కనిగిరిగాడు మాత్రం వదలడు. 'బ్రదర్. డబ్బుపోయినప్పుడెలాగూ బాధతో మనొక్కడివే త్రాగుతావ్. డబ్బొచ్చి నప్పుడన్నా కొంచెం జల్సాచేసి మామీద దయ చూపించు' అంటూ గిరిగాడు ఏదేదో వాగి జనార్దన రావు డబ్బుల్తో రెండు బాటిల్సు తెప్పించాడు. కొంచెం దోసెక్కువయిందీ రోజు. ఆ గిరిగాడు పేకాట్లు, ఆదేవాళ్ళదగ్గర చేరి డబ్బొచ్చేవాళ్ళకు వంతపాడి. నాలుగు కబుర్లుచెప్పి కాస్తో, కూస్తో ఏదో విధంగా లాగుకుంటాడు. 'ధః రకరకాల బ్రతుకులు' అనుకుని గోడను తడుముసుంటూ లైటువేశాడు. తూలుకుంటూ ముందలికి పోబో యాడు. కాలికేదో బర్‌మని తగిలింది. వంగి తీశాడు. ఏవో ఉత్తరం మనక మసగ్గా కనబడు తున్నాయి అక్షరాలు. తల ఒక్కసారి విదిలించి చూశాడు. బుర్ర గిర్రున తిరిగింది. కళ్ల బైర్లు కమ్మినట్లయింది. గభాల్న కుర్చీలో కూలబడి తమాయించుకుని చదవసాగాడు.

శ్రీ జనార్ధనరావుగార్కి :

అయిదు సంవత్సరముల నుండి మీతో కాపురం చేసి విసిగి వేసారిపోయి మొదటిసారిగా, కాదు కాదు చివరసారిగా కూడా యీ సుశీల అనే ఒక నిర్భాగ్యురాలైన స్త్రీ వ్రాయునది. మంచి భర్తను కట్టుకోబోతున్నానని మన పెళ్ళినాడు అందరూ నన్ను తెగమెచ్చుకున్నారు. ఎంతో ఉప్పొంగిపోయాను. డబ్బు, అందం, పలుకుబడి కల మీరు భర్తగా లభించడం పూర్వజన్మసుకృతం అనుకున్నాను. కాని మీరొక పయోముఖ విషకుంభ మని, నా ఆశలన్నీ అడియాసలయ్యాయని తరు వాత తెలిసింది. మీరుకొనే విలాస వస్తువులలోనేను కూడా ఒకదాన్నని కాకపోతే నాకొక త్రాడువేసి మూడు ముడులు బిగించి శాశ్వతంగా బంధించారని తెలుసుకున్నాను. కాని యిప్పుడు ఆ త్రాడే ఇంకో విధంగా నాకు విముక్తిని ప్రసాదించబోతోంది. భార్యంటే ఒక సున్నితమైన మనసున్నదనీ, ఆమెకూ ఆశలూ, కోర్కెలూ వుంటాయనీ ఎన్న డైనా ఆలోచించారా మీరు, అసలంటే మానవత్వ మున్న మనిషన్న సంగతే మరచారు. మీకు బిడ్డల్ని కనడానికి, మీరు లేనప్పుడు యిల్లు కాపాడ్డానికి వున్న ఒక జీవరహితమైన యంత్రంలా నన్ను చూశారు. మన పెళ్ళయిన తరువాత నాకు మీలో వున్న వద్గుణాలన్నీ ఒక్కొక్కటే నెమ్మదిగా తెలిశాయి. పేకాడుతూ ఎన్ని రోజులైనా యిల్లాల్ని, పిల్లల్ని మరచిపోయి వుండగలరని, త్రాగి తూలుతూ అసహ్యమైన తిట్లు తిడుతూ, తింటూ నలుగురిలో నగుబాటు కాగలరనీ, వ్యభిచరించేది కాకుండా సంసారుల యిళ్ళల్లో కూడా దొరబడి సిగ్గూ, అభిమానం ఒదిలేసి చెప్పుదెబ్బలు తినగల రనీ నా ఖర్మకాలి నాకు తెలిసింది. ఎవరికి లెక్క మీకెంత డబ్బుండే, మానవత్వం నశించిన తరు వాత. మీరు నిన్న కొట్టినదెబ్బలు యింకా చురుకు చురుకు మంటున్నాయి. జాకెట్ తొడగనీయకుండా చెయ్యికూడా సరిగ్గా వ్రాయనీయకుండా వాయిస్ తోంది. బయటివాళ్ళందరూ నన్ను బంగారు చిలక ననుకుంటారు. కాని వారికేంతెలుసు నేనిక్కడ పట్టి చిలక నైపోయానని. మనదసలు సంసారు లుండే యిల్లేనా! మీరు యిరవైనాలుగు గంటలూ వరండాలో మీ స్నేహితులతో త్రాగుతూ తూలుతూ పేకాడుతుంటే మీ అందరికీ కాఫీలు. టిఫెన్లు అందించే పనిమనిషినా నేను! ఎన్నాళ్ళిలాదిందను అలా! మీరు బయట ఎకిలింతలూ కేరింతలతో, పాలు దద్దరిల్లిపోయే అరుపులతో, నవ్వులతో త్రుళ్ళుతూ వుంటే, నేనింట్లో ఒంటరిగా బిక్కుబిక్కు మంటూ వంటింటి పిల్లిలా ఎన్నాళ్ళుండను! మా అమ్మా నాన్న వాళ్లొచ్చి నా హీన పరిస్థితి చూసి, కోపంతో ఎన్నోసార్లు వాళ్ళతో వచ్చేయమన్నారు.

కాని నేను వెళ్ళలేదు. ఎందుకని! పీటలో వున్నంతసేపే మొసలికి విలువ. జనాలందరికీ అదంటే భయం. ఆ పీటనుంచి బయట



